# నేరుగా వరి విత్తడంపై అవగాహనా సదస్సు

## సేంద్రియ వ్యవసాయం పై రైతుల మైండ్‌సెట్ మారాలి!



***ఘంటశాలవారిపాలెం గ్రామంలో జరిగిన అవగాహన సదస్సులో పాల్గొన్న శ్రీ చుక్కపల్లి ప్రసాద్, శ్రీ.డాక్టర్ బి.రోశయ్య,డాక్టర్ యం.సత్యనారాయణ, డాక్టర్ యం.వి.రమణ, డాక్టర్ వై.రాధాకృష్ణ,డాక్టర్ వై. వరప్రసాద్, డాక్టర్ ఇ.నారాయణ తదితరులు***

వ్యవసాయంలో పెట్టుబడులు పెరిగి రైతులు రాబడి రాక నష్టపోతున్నారని,దీనిని నివారించడానికి **నేరుగా వరిమొక్కనాటడం డైరెక్ట్ సీడ్ ఎట్ రైస్ (డిఎస్ఆర్)** విధానం ఎంతో ఉపయుక్తమని నూజివీడు సీడ్స్ క్రాప్ కన్సల్టెంట్ **డాక్టర్ బి.రోశయ్య** అన్నారు. సేంద్రియ విధానాల ప్రాచుర్యానికి చేస్తున్న కృషిలో భాగంగా ఏప్రిల్ 16వతేదీన కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం, ఘంటశాలవారిపాలెం గ్రామంలో నోఫా ఆధ్వర్యంలో జరిగిన రైతుల అవగాహన సదస్సులో ఆయన ప్రసంగిస్తూ నేరుగా వరిమొక్కనాటడం (డిఎన్ఆర్) విధానాలపై రైతులు అవగాహన పెంచుకొవాలన్నారు. రైతులకు 20శాతం పెట్టుబడి పెరుగుతుంటే 10% కూడా రాబడి వుండటం లేదన్నారు. ఒక్కయేడాది నష్టం రైతును నాలుగైదేళ్ళు నష్టపరుస్తుందని చెప్పారు. తాము సూచించే (డియస్ఆర్) విధానంలో నారు పోత వుండదని, నారును, కలుపునివారణ మందులులను ఒకేసారి నాటడం జరుగుతుందని,అదనపు ఎరువుల,మందుల వినియోగం అవసరంలేక ఖర్చు తగ్గుతుందని అన్నారు. నదులుఎండిపోయి ఇకపై 150 ఏళ్ళుగా పారే సాగునీటి వసతి ఇక మనకుండదని, ఇలాంటి స్థితిలో కాలువల్లో పారని నీరు, సకాలంలో వర్షాలకోసం ఎదురుచూస్తూ కాలం వృధా చేసుకునేకంటే ఈ (డిఎస్ఆర్)విధానం ఎంతో శ్రేష్టమన్నారు. దృశ్యశ్రవణ విధానం ద్వారా డిఎస్ఆర్ ప్లాంటర్ పనిచేసే విధానాన్ని వివరించారు. ఈ విధానంలో 1రోజులో దీనికి ఉద్దేశించిన యంత్రం అమర్చి ట్రాక్టర్‌తో 30ఎకరాల వరకు నాటవచ్చని వెల్లడించారు. కూలీల సమస్య వుండదని, 25-30 శాతం ఎరువులు ఈ విధానంలో ఆదా చెయ్యవచ్చని, 25-30 శాతం నీటిని ఆదాచెయ్యవచ్చని సోదాహరణంగా వివరించారు. పంట గడువు 1వారం కలిసివస్తుందన్నారు. కాలుష్యాన్ని నివిరించవచ్చన్నారు. ఒక ఎకరానికి 5నుంచి 6వేలు ఖర్చు ఆదా అవుతుందన్నారు. ఎకరాకు 3నుంచి 4 బస్తాల దిగుబడి పెరుగుతుందన్నారు. మన ప్రాంతంలో కృష్ణా వెస్టన్ డెల్టాలో నాలుగేళ్ళక్రితం కేవలం 5వేల ఎకరాల్లో ఈ డైరెక్ట్ సీడ్ ఎట్ రైస్ (డిఎస్ఆర్) వుండగా రెండేళ్ళనాటికి 50వేల ఎకరాల్లో, మూడేళ్ళక్రితం నాటికి 2.5 లక్షల ఎకరాల్లో, విస్తిరించగా ప్రస్తుత సీజన్‌లో సుమారు 4లక్షల ఎకరాలకు విస్తరిస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. మారుతున్న పరిస్థితులను, నీటిలభ్యత, పెట్టుబడులు, రాబడిలను బేరీజు వేసుకుని రైతులు సేంద్రియ విధానాలను అనుసరించవలసిన, ప్రచారం చేయవలసిన బాధ్యతలను గుర్తించాలన్నారు. సేంద్రియ వ్యవసాయ విధానాలు మన ప్రాచీన సేద్య విధానాలని, కాని కాలుష్యరహిత ప్రపంచాన్ని సృష్టించడానికి ఈ సేంద్రియ విధానాలపై రైతులకు ఎందుకు మైండ్ సెట్ మారడంలేదో మూలాలు గుర్తించాల్సి వుందని శాస్త్రవేత్త, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ లామ్, డాక్టర్ ఇ.నారాయణ అన్నారు. 150దేశాలకు సేంద్రియ విధానాల మార్గదర్శకుడైన చైనా వాసి పుకాబో, దేశంలో సగానికి పైగా రాష్ట్రాల్లో సేంద్రియ విధానాల ప్రాచుర్యకర్త పాలేకర్‌గారి కృషి అమోఘమైనా అటు పుకాబో దేశంలో, ఇటు మహారాష్ట్రలో సైతం ఈ జీరోబడ్జెట్ విధానాల ప్రాచుర్యం ఎందుకు అంతగా ప్రబలడం లేదో రైతాంగంలో చర్చ జరగాలని సూచించారు. తనకు తెలిసినంతవరకు ఈ సేంద్రియ విధానాలను రైతులు మనసా,వాచా చిత్త శుద్దితో, పూర్తి నమ్మకంతో ఆచరించినప్పుడే సంపూర్తి ఫలితాలు సాధించగలుగుతారని అభిప్రాయపడ్డారు. మనలో 80%గా కౌలు రైతాంగం, కేవలం 20%శాతంగా అసలు రైతులతో వ్యవసాయం కొనసాగుతున్నందున ఇలాంటి వేలు విధానాలు ఆశించినంత త్వరితంగా ప్రాచుర్యం పొందలేకపోతున్నాయని అన్నారు. బి.టి.ప్రతి వంటివి కేవలం గాలిలో వైరస్‌లా రోజుల వ్యవధిలో ప్రాచుర్యం పొందడానికి పైన చెప్పిన విషయమే కారణమన్నారు. భవిష్యత్‌లో ఖచ్చితంగా వ్యవసాయంలో సేంద్రియ విధానాలు అత్యవసర మవుతాయని అయితే రైతులు తమ జీవన విధానం మార్పుద్వారా ఈ సేంద్రియ ప్రపంచానికి స్వాగతం పలకాలని సూచించారు.

నోఫా కోశాధికారి శ్రీచుక్కపల్లి ప్రసాద్ మాట్లాడుతూ రైతాంగానికి చేతనైన సహాయం చేసే ఆశయంతో కోట్లాది రూపాయాల వ్యాపారాల బిజి వున్నా ప్రతిఫలాలు ఆశించికాక, సేవా భావంతో సేంద్రియ సాగు పద్దతులను రైతులకు వివరిస్తున్నానని చెప్పారు. వక్తలు చెప్పినట్టు సేంద్రియ విధానాలవైపు రైతులు మైండ్‌సెట్ మార్చుకోవాలని కోరారు. ప్రస్తుతం మనం విషాన్ని పండించి, దాన్ని మన పిల్లలకు తినిపించి, మనం తిని మనం సాధించేది ఏమిటో ఆలోచించాలన్నారు. యాభై ఏళ్ళక్రితం మనం పురాతన సాగు పద్దతులతో సంపూర్ణ ఆరోగ్యవంతులం కాగా, నేడు రసాయనాలు విపరీతంగా వాడి నేటి కాలుష్య ప్రపంచంలో నూటికి 80 మంది యవ్వన ప్రాయంలోనే రోగాల బారిన పడుతున్నపరిస్థితిని రైతాంగం గుర్తించాలని కోరారు. సేంద్రియ సాగుకు ఎలాంటి సహకారం కావాలన్నా తాను ఎల్లప్పుడు సిద్ధమని రైతులకుహామీ ఇచ్చారు. ఈ సేవాకార్యక్రమాల కోసమే "నోఫా" పేరిట ఒక రైతుల సంఘం ఏర్పాటుచేసినట్టు చెప్పారు. సేంద్రియ పంటల సాగుకు, పండిన సేంద్రియ పంటల మార్కెటింగ్‌కు తాను ఎల్లప్పుడు రైతుల వెంట సహాయకారిగా వుంటానన్నారు. ఈ కార్యక్రమంలో నోఫా కోశాధికారి శ్రీ ప్రసాద్ సేంద్రియ, ఆసేంద్రియ పద్దతులను రైతులకు సోదాహరణంగా దృశ్య,శ్రవణ విధానంలో వివరించారు. ఈకార్యక్రమంలో

(తరువాయి 4వ పేజీలో...)

# సేంద్రియ వ్యవసాయం - ఒక ప్రాథమిక అవగాహన

రైతులు ముఖ్యపంటలో అంతరపంటలను సాగు చేయడం సాధారణ పద్ధతి. ఈ అంతర పంటలు ఎర పంటలుగా పనిచేసే ముఖ్యపంటకు వాటి పురుగుల నివారణలో సహాయపడతాయి. కొన్ని ఉదాహరణలు పట్టికలో ఇవ్వబడ్డాయి.

*క్యాబేజి నాటడానికి 10 రోజుల ముందు ఆవాల విత్తనాలను క్యాబేజి పొలం అంచుల వెంబడి వత్తుగా విత్తాలి. క్యాబేజి నాటిన తర్వాత క్యాబేజి పంట మధ్యలో ఆవాల విత్తనాలను పైన పేర్కొన్న నిష్పత్తి ప్రకారం విత్తాలి.*

| కాయలు | ఆకులు | ఆకులపొడి |
|---|---|---|
| బెండ | కాకర (మోమోర్డిసిన్ అనే చేదు పదార్థాన్ని విడుదల చేస్తుంది) | అన్ని పురుగులు |
| అపరాలు | జనుము | బీటిల్స్ |
| | ఆముదం | పొఆకు లద్దెపురుగు, గొంగళిపురుగు |
| కనకాంబరం | ఆముదం | అన్ని పురుగులు |
| సాధారణపంట | బంతి | నాలిపురుగులు |
| కూరగాయలు | ఉల్లి (పురుగులు ప్రేకరణకు ప్రతిస్పందించే అల్లిసిన్ అనే మిశ్రమాన్ని విడుదల చేస్తుంది. | అన్ని పురుగులు |
| క్యాబేజి | ఆవాలు (ప్రతి 25 వరుసల క్యాబేజికి 1 వరుస ఆవాలు నాటాలి) | డైమండ్ బ్లాక్ మాత్ |
| వరి | వైటెక్స్‌నెగుండ జీవకంచె | కాండం తొలుచు పురుగు, కంకినల్లి |
| కంది | బంతి | కాయతొలుచు పురుగు |
| టమాట | బంతి (ప్రతి 16 వరుసల టమాటకి ఒక వరుస బంతి) | కయతొలుచు పురుగు |

**దీపపు ఎర**

పొలంలో పెరిగే పంట మధ్యలో దీపపు ఎరనేర్పాటు చేయాలి. సాయంత్రవేళల్లో మగపురుగులు ఆడపురుగులను వెతుక్కుంటూ అక్కడా, ఇక్కడా తిరుగుతుంటాయి. ప్లాస్టిక్ బకెట్ లేదా ప్లాస్టిక్ పళ్లెంలోని నీటిలో 200 మి.లీ. కిరోసిన్ కలిపి దీపపు ఎర అడుగుభాగంలో ఉంచాలి. దీనిని పొలంలో సాయంత్రంవేళ 6 గంటల నుండి 10 గంటల వరకు ఉంచాలి. ఇది పెద్ద పురుగులను ఆకర్షిసుతంది.

**ఎన్.పి.వైరస్ ద్రావణం పిచికారి**

ఎన్.పి వైరస్ ఆశించిన లార్వాల శరీరం అడుగు భాగం ఎరుపు రంగుకి మారుతుంది. లార్వాలు తిండి తినడానికి ఇబ్బంది పడతాయి. చనిపోయే ముందు లార్వాలు మొక్కల పైభాగాలకు ప్రాకి తల క్రిందలుగా వ్రేలాడుతూ చనిపోతుంది. తర్వాత జిగురు వంటి పదార్థం శరీర నుండి స్రవిస్తుంది. దీనిని ఏరి పంటపై పిచికారి చేస్తారు (200 లార్వా ఈక్వివలెంట్స్ ఎకరానికి)

**రెండు రకాల ఎన్.పి వైరస్‌లు**

- స్పోడోప్టెరా
- హెలికోవర్పా

స్పోడోప్టెరా వైరస్ ద్రావణాన్ని ప్రత్తి, టమాట, ఆముదం, ప్రొద్ద తిరుగుడు, పొగాకు, అలసంద పంటలనాశించే పురుగులకు ఎకరానికి ఒక లీటరు ద్రావణాన్ని ఉపయోగించాలి. రెండు లీటర్ల నీటిలో 2కిలోల బెల్లం కరిగించాలి. దీనిని తిరిగి 100 లీ. బెల్లం కరిగించాలి. దీనిని తిరిగి 100 లీ. నీటిలో కలిపి సాయంత్రం వేళల్లో పిచికారి చేయాలి.

**నీటి యాజమాన్యం**

వరుస విడచి వరుసలో నీరు పారించడం ద్వారా 50% నీరు ఆదా అవుతుంది. నీరు పారించని వరుసలను ఎండిన ఆకులు, పొలం వ్యర్థాలతో కప్పి ఉంచితే తేమ సంరక్షించబడుతుంది.

**కలుపు యాజమాన్యం**

సహజంగా ప్రతి కలుపు విత్తనానికి మొలకెత్తే సామర్థ్యముంటుంది. విత్తనాలు మొలకెత్తడానికి సరైన తేమ, సూర్యరశ్మి అవసరం. సూర్యరశ్మి, గాలిని ఉపయోగించుకుని మొక్కలు పెరుగుదల అవసరాలను తీర్చుకుంటాయి. కలుపు మొక్కలు పంటలసాగుకు హానికలిగించవు. సూర్యరశ్మిని భూమికి చేరకుండా చేసి కలుపు మొక్కలు తేమను సంరక్షిస్తాయి. కలుపు మొక్కలను పీకి ఆచ్ఛాదనగా వేస్తే అవి చివికి భూమిని సారవంతం చేస్తాయి. పంట ఆకుల అవశేషాలు, పొలంలోని వ్యర్థాలు, ఎండు ఆకులు, అరటి కాండాలు,ఇతర చెట్ల ఎండుటాకులు వరుసల క్రింద పూడ్చి పెట్టాలి. సరైనతేమ లభించిన్పటికీ, కలుపు విత్తనాలు మొలకెత్తడానికి సూర్యరశ్మి ఉండదు. తదుపరి అవి చివికి భూమిని సారవంతం చేస్తాయి.

**పలు పంటల సాగు**

సాధారణంగా పొలంలో ఒకే రకం పండ్ల తోటలను పెంచుతారు. అందువలన సంవత్సరంలో ఒకే పంటకోతకొస్తుంది. ఒకే రకం పండ్లను అధికంగా ఉత్పత్తి చేస్తే మంచి ధర లభించదు. ఏక పంట సాగు పద్ధతిలో పురుగులు, తెగుళ్ళు ఎక్కువగా ఆశిస్తాయి. తద్వారా దిగుబడులు తగ్గి సాగు ఖర్చులు పెరుగుతాయి.

పొలంలో పలు పంటలను నాటడం ద్వారా సంవత్సరం పొడవునా ఆదాయం పొందవచ్చు. ఒక పంట నష్టపోతే, ఇతర పంటల ద్వారా లభించే ఆదాయం నష్టాన్ని పూరిస్తుంది.

**పండ్ల చెట్లు ఎంపిక**

**దీర్ఘకాలిక పండ్ల చెట్లు : ఉదా:** మామిడి, సపోట, చింత, పనస, జామ, గూస్‌బెర్రి

**స్వల్పకాలిక కాలం తర్వాత దిగుబడినిచ్చే చెట్లు : ఉదా :** దానిమ్మ, నిమ్మ, బత్తాయి.

**చాలా కాలం తర్వాత దిగుబడినిచ్చే చెట్లు : ఉదా :** టేకు, ఫిల్లోజెండ్రాన్, వేప, వెంగై

**స్వల్పకాలంలో దిగుబడినిచ్చి భూమిని సారవంతం చేసే చెట్లు : ఉదా :** సరివి, సుబాబుల్, గ్లైరిసిడియా, క్యాపియా ఫిస్టులా, ఆల్బిజియా అమారా, క్యాసియాసియామియ

**వర్షాభావ పరిస్థితులను తట్టుకునే పండ్ల చెట్లు : ఉదా :** నేరేడు, వెలగ, చింత గూస్‌బెర్రి, సీతాఫలం, రేగు

**కారగాయలు : ఉదా :** అలసంద, పొట్ల, కాకర, రెక్కల చిక్కుడు, లాబ్‌లాబ్

ముఖ్యపంటగా దీర్ఘకాలిక (తరువాయి 3వ పేజీలో...)

## ఉచిత రైతు శిక్షణా శిబిరం

**ప్రతినెల 3 వ శనివారం**

***పాలేకర్‌గారి జీవామృతం మరియు ఇతర జీవ ఎరువుల తయారీ విధానములపై ఉచిత శిక్షణ ఇవ్వబడును ప్రతినెల 3వ శనివారం ఈ కార్యక్రమం వుంటుంది. శిక్షణ కోరుకునే రైతులందరికీ ఉచిత శిక్షణతోపాటు, ఉచిత భోజన సౌకర్యాలు ఏర్పాటుచేయబడతాయి***

*ఆసక్తి గల రైతులు ఈ క్రింది నెంబరుకు ఫోన్ చేసి పేరు రిజిష్టరు చేసుకోవాలి.*

***ఆర్.వెంకటేశ్వరరావు - 9849624311***
***నేచురల్ ఆర్గానిక్ ఫార్మర్స్ అసోసియేషన్ (నోఫా)***
***కుశలవ ఇంటర్నేషనల్ లిమిటెడ్,***
***అడవి నెక్కలం, ఆగిరిపల్లి మండలం , కృష్ణాజిల్లా***

# చెరువు పూడిక మట్టితో భూసారం పెంపు

వేసవి రానే వచ్చింది. పంటకోతలన్నీ ముగిశాయి. చెరువుల్లో క్రమంగా నీరు తగ్గుతూ వస్తుంది. గ్రామ, ఆర్థిక, సామాజిక. సాంస్కృతిక వికాసానికి చెరువులు దోహదపడతాయి. గ్రామంలోని ప్రజల అవసరలను చెరువులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తీరుస్తాయి. అటువంటి చెరువుల పునరుద్ధరణకు రైతులు ప్రాధాన్యమివ్వాలి.

**చెరువుల పునరుద్ధరణతో కలిగే ప్రయోజనాలు :**

❖ పూడిక తీసి చెరువులు, కుంటల నీటి నిల్వసామర్థ్యాన్ని పెంచడం.

❖ చెరువు కట్టలను బలోపేతంచేయడం.

❖ చెరువు అలుగు, తూములను మరమ్మత్తు చేయడం.

❖ చెరువుల్లో పెరిగిన చెట్లను నరికివేయడం, గుర్రపుడెక్కను తొలగించడం.

❖ తొలగించిన పూడికను రైతుల పంట భూముల్లోవేయడం.

❖ చెరువు కట్టల బలోపేతానికి సరిపడ మొరం పూడిక మట్టిని వాడు కోవడం.

❖ చెరువులను పునరుద్ధరించడం వల్ల ప్రత్యక్షంగా వెంటనే రైతులు, వ్యవసాయ కూలీలకు ప్రయోజనాలు చేకూరుతాయి.

❖ చెరువు మీద ఆధారపడే పలుకుల వృత్తుల (రజకులు, కుమ్మరులు, గొర్రెల పెంపకదారులు) వారు తమ జీవనాన్ని గ్రామంలోనే కొనసాగించడానికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

❖ చెరువులో నీరు నిల్వ ఉండటం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి. బోర్లకింద వ్యవసాయం పెరుగుతుంది. ప్రజటు, పశువుల సాగునీటి అవసరాలు తీరుతాయి.

చెరువుపూడిక మట్టిని రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. పూడికమట్టి వాడకం వల్ల సుమారుగా 50 శాతం రసాయన ఎరువుల వినియోగం తగ్గించుకోవచ్చు.

**పూడిక మట్టితో కలిగే లాభాలు :**

❖ నదులు, వాగులు మోసుకువచ్చే మట్టిలో అనేక పోషక విలువలుంటాయి. తేమను ఎక్కువకాలం నిలువరించే గుణం ఉంటుంది.

❖ గోదావరి, కృష్ణాడెల్లా ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధికి ఈ నదుల నుంచి వచ్చిన ఒండ్రుమట్టే కారణం.

❖ చెరువులు సహజసిద్ధంగా రెండు విలువైన ప్రకృతి వనరులను కాపాడుతున్నాయి. ఒకటి ఎక్కడి ప్రాంతంలో పడిన వాన నీటిని అక్కడే ఒడిసిపట్టి ప్రకృతి సమతుల్యతను కాపాడటం. రెండోది పోషక విలువలు కలిగిన ఒండ్రుమట్టిని తిరిగి వినియోగించుకునేందుకు వీలుగా నిలువ చేస్తున్నాయి.

**పూడిక మట్టిలో ఉండే పోషకాలు :**

చెరువు పూడిక మట్టిలో తగినంత పాళ్లలో నత్రజని, పొటాషియం, భాస్వరం, జింకు, బోరాన్, సేంద్రియ కర్బన పదార్థాలు, మొక్కల పెరుగుదలకు దోహదం చేసే సూక్ష్మజీవులు (బాక్టీరియా) ఉంటాయని శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. కిలో పూడిక మట్టిలో నత్రజని 720 మి.గ్రా. భాస్వరం 320 మి.గ్రా. పొటాషియం 310 మి.గ్రా. 9.1 గ్రా. సేంద్రియ కర్బనం, 308 మి.గ్రా. మైక్రోబియల్ బయోమాస్ కార్బన్‌లు ఉంటాయి. పూడిక మట్టిని వాడటం వల్ల ఒక హెక్టారుకు రూ.2500 నుంచి రూ.3750 వరకు రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది. మట్టిలో పోషక విలువు పెరిగి దాని సామర్థ్యం పెరగడమేగాక, తేమను నిలుపుకునే సామర్థ్యం కూడా పెరుగుతుంది.

మన పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకలో జరిగిన పరిశోధనల్లో కూడా ఇవే విషయాలు వెల్లడయ్యాయి. కాబట్టి రైతులు ఒక కూటమిగా ఏర్పడి చెరువులను పునరుద్ధరించడమేకాక తమ పంట భూములను కూడా సారవంతం చేసుకునేందుకు మంచి అవకాశముంది. దీనివల్ల ఒకవైపు జలవనరులు, మరోవైపు పంట భూములు రెండూ ఒకేసారి కాపాడుకోవచ్చు.

**కొర్ల ఆదిత్య చౌదరి, వినయ్ కుమార్, చంద్రశేఖర్, ముఖేష్ గిరిరాజా, వ్యవసాయ కళాశాల, బాపట్ల**

**అన్నదాత సౌజన్యంతో...............**

# ఖాళీ సీసాలతో చెరువు నీరు ఆదా !

ప్రతి నీటి చుక్కా ప్రాణప్రదమైనదే. అందుబాటులో ఉన్న నీటిని ఎండాకాలంలో ఎక్కువగా ఆవిరైపోకుండా చూసుకోగలగడం అవసరం. పొలాల్లోని ఫామ్ పాండ్స్ (కృత్రిమ చెరువులు), నీటి కుంటలు, తొట్టెల్లో నిల్వచేసుకున్న నీటిని పంటలకు పొదుపుగా వాడుకోవడం రైతులకు అలవాటు. కానీ వేసవిలో పెరిగే ఉష్ణోగ్రతల వల్ల ఆ కాస్త నీరు వేగంగా ఆవిరైపోతుంటుంది. పరిశ్రమలు తమ అవసరాల కోసం వాడే రిజర్వాయర్ల (నీటి కుంటలు)లో నీరు ఆవిరి కాకుండా తెరలు కప్పుతుంటారు. కానీ ఇది అత్యంత వ్యయప్రయాసలతో కూడుకున్న పని. అయితే, వాడిపారేసిన ప్లాస్టిక్ బాటిళ్లతో తక్కువ ఖర్చుతోనే సులభంగా నీటి ఆవిరిని సగం వరకు తగ్గించవచ్చంటున్నారు మహారాష్ట్రలోని 'విజ్ఞానాశ్రమం' విద్యార్థులు. పుణేకు సమీపాన గల పబల్ గ్రామంలో విజ్ఞానాశ్రమం ఉంది. కృత్రిమంగా ఏర్పాటు చేసిన 8 తొట్టెల్లో నీటిని నింపి 52 రోజుల పాటు అధ్యయనం చేశారు. రెండు తొట్టెల్లో నీటిపైన ఖాళీ ప్లాస్టిక్ డబ్బాలతో, మరో రెంటిపై 10 గ్రాములు మట్టి నింపిన ప్లాస్టిక్ డబ్బాలతో కట్టిన తెప్పలను పరిచారు. మరో నాలుగు తొట్టెలపై ఎటువంటి ఆచ్ఛాదన వేయలేదు. ఈ 8 తొట్టెల్లో నీటిమట్టాలను ప్రతిరోజూ నమోదు చేశారు. 52 రోజుల తర్వాత గమనించినదేమిటంటే సాధారణంగా ఆవిరయ్యే నీటిలో 18 నుంచి 46 శాతం వరకు ఆదా అయినట్లు తేలింది. నీటి తొట్టెలపై డబ్బాలు గాలికి ఎగిరిపోకుండా, పశువులు నీళ్లు తాగకుండా ప్లాస్టిక్ వైర్‌తో అల్లిన వలలను కప్పి బిగదీసి కట్టారు. అలాగే మట్టి నింపిన బాటిళ్లను తెప్పగా వేసిన తొట్టెల్లో అతి తక్కువ నీరు ఆవిరైనట్లు తేలింది. ఈ తెప్పలు కప్పి ఉన్నప్పుడు వర్షం కురిసినా బాటిళ్ల మీద నుంచి జారి నీరు తొట్టెలోకే వెళ్లిందని, నీరు వృథా అవ్వలేదని కూడా గమనించడం విశేషం ఐడియా బాగుంది కదండీ !

**సాక్షి సౌజన్యంతో.......**


**మావద్ద లభించును**

**పంచగవ్యం ............ రు. 65/-**
**జీవామృతం ............ రు. 3/-**
**వర్మికంపోస్టు........... రు.3.50/**
**నీమాస్త్రం ................. రు. 5/-**
**బ్రహ్మాస్త్రం ........ ........ రు. 38/-**
**దశపర్ణికషాయం .... రు.10/-**
**ఆవు పేడ................. రు. 2/-**
**గో మూత్రం............. రు. 5/-**

సంప్రతించండి!
**ఆర్.వెంకటేశ్వరరావు**
**9849624311**
కుశలవ ఇంటర్నేషనల్ ప్రై.లిమిటెడ్,
అడవినెక్కలం,ఆగిరిపల్లి మండలం
కృష్ణాజిల్లా.


# తుపాకి వదిలిపెట్టి.. నాగలి పట్టి

**ఒకప్పుడు 'వ్యవసాయం ఉన్నతం, వ్యాపారం మధ్యమం, ఉద్యోగం అథమం' అనే మాటే సంఘంలో రైతును గౌరవప్రదంగా నిలబెట్టింది. కానీ రోజురోజుకు వ్యవసాయ రంగం సంకట పరిస్థితులు ఎదుర్కొంటూ గ్రామాలలో రైతు కటుంబాలు పొట్ట చేత పట్టుకుని పట్టణాలకు వలస వెళుతూ కాంక్రీటు జంగిల్‌లో బతుకు పోరాటం చేస్తున్నారు. నేటి యువతరం ఉద్యోగం ఉన్నతం, వ్యాపారం మధ్యమం, వ్యవసాయం అథమం అనే దీన పరిస్థికితికి వ్యవసాయంరంగాన్ని దిగజారుస్తున్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితులల్లో కరీంనగర్ జిల్లా కేంద్రానికి 10 కి.మీ. దూరంలోని తిమ్మాపురం గ్రామనివాసి ఎం.కొమరెల్లి ప్రభుత్వ పోలీసు విభాగంలో కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేస్తూ అసంతృప్తిగా ఆకాంక్షతో ఉద్యోగాన్ని వదలుకొని తనకున్న నాలుగన్నర ఎకరాల పొలంలో వ్యవసాయం చేయనారంభించారు. ఆధునిక శాస్త్రీయ పరిజ్ఞానంతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని కొమరెల్లి అనుభవ పూర్వకంగా నిరూపిస్తున్నారు.ఆకథేంటోచదవండి!**

కొమరెల్లి తన నాలుగున్నర ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో టమాట, బెండ, బీర, మిరప, కాకర, క్యాబేజి, క్యాలిఫ్లవర్, క్యారట్ మరియు వివిధ రకాల ఆకుకూరలను సాగు చేస్తూ సంవత్సరానికి సుమారు రూ.8–10 లక్షల వరకు ఆదాయం పొందుతూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

తన తోటలో పండించిన కూరగాయలను దగ్గరలోని కరీంనగర్ మార్కెట్‌లో అమ్ముతారు. గత రెండు సంవత్సరాలుగా ఆర్గానిక్ పద్ధతిలో కూరగాయలను పండిస్తుండటం వల్ల చుట్టుప్రక్కల గ్రామాల వారు మరియు కరీంనగర్ పట్టణం నుండి ఎంతోమంది ఉద్యోగులు, వ్యాపారులు తన వ్యవసాయ క్షేత్రం వద్దకే వచ్చి కూరగాయలను తీసుకెళుతుంటారు.

కొమరెల్లి రెండు సంవత్సరాలు పోలీసు కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేసి వ్యవసాయం పట్ల మమకారంతో ఉద్యోగానికి రాజీనామా చేసి వ్యవసాయం ప్రారంభించగా అందరూ అతనిని అవహేళన చేస్తు నిరాశపరిచారు. హాయిగా ఉద్యోగం చేసుకోక ఈ మట్టిలో పోర్లాడుతూ ప్రపంచానికి జీతగాడిలో కనిపించే వ్యవసాయాన్ని ఎందుకు ఎంచుకున్నావు అని కుటుంబసభ్యులు, బంధువులు తనను నిరుత్సాహ పరిచారు. అయినా నిరాశపడక మొక్కవోని దీక్షతో వ్యవసాయం ప్రారంభించారు. మొదట్లో అనుభవరాహిత్యం వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కొని నష్టపోయారు. తర్వాత వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ అభ్యుదయ రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి సాగులో మెళకువలను తెలుసుకొని క్రమక్రమంగా లాభాల బాట పడ్డాడు. కొమరెల్లి గత 10 సం॥ల నుండి మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ సస్యరక్షణ పరంగా జాగ్రత్తలు వహిస్తూ ఖచ్చితమైన దిగుబడులు, స్థిరమైన ఆదాయం పొందుతున్నారు. మొదటి నుండి కేవలం కూరగాయలు మాత్రమే సాగు చేస్తూ సంవత్సరం పొడవునా గ్రామ కూలీలకు ఉపాధి కల్పిస్తూ కొత్త కొత్త వంగడాలను ఆ ప్రాంత రైతులకు పరిచయం చేశారు.

**డ్రిప్, మల్చింగ్, పందిర్లు, లింగాకర్షక బుట్టలు వంటి అధునాతన పద్ధతులు :**

కొమరెల్లి తన నాలుగున్నర ఎకరాల కూరగాయల పంటలకు డ్రిప్ ద్వారా సాగునీరు అందిస్తూ నీటి వృథాను అరికడుతున్నారు. దీనివల్ల వేసవికాలంలో కూడా నీటి సమస్య రాకుండా తక్కువ నీటితో ఎక్కువ పంటను సేద్యం చేస్తున్నారు. వేసవిలో కూరగాయలకు మార్కెటులో మంచి ధర లభిస్తుందని అందుకే డ్రిప్ ద్వారా వేసవిలో కూరగాయలు పండిస్తే బాగా గిట్టుబాటవుతుందని తెలియజేస్తున్నారు. ఎరువులను కూడా ఈ పద్ధతి ద్వారానే అందిస్తున్నారు.

అంతేకాకుండా మల్చింగ్ షీట్‌లను వాడటం ద్వారా పంటల్లో ప్రధాన సమస్య అయిన కలుపు నుండి పంటను రక్షించుకోవచ్చు. దీనివల్ల సాగు ఖర్చు తగ్గి సేద్యం చేయడం సులభతరమౌతుంది. కాకర వంటి తీగజాతి మొక్కల కొరకు పందిర్లను ఏర్పాటు చేసి మంచి దిగుబడులు సాధిస్తున్నారు. ఎటు చూసినా 5 గజాల నిడివితో రాతి స్తంభాలను ఏర్పాటు చేసి వాటిపైన తీగతో అల్లించి కాకర, బీరతో పాటు టమాటను కూడా వీటిపై సాగు చేస్తున్నారు.

వీటితోపాటు సమగ్ర సస్యరక్షణ పద్ధతులైన లింగాకర్షక బుట్టలు (ఎకరానికి 5–6) వాడుతూ మరియు పెద్దపురుగులను ఏరి తీనుటకు ఎకరాకు 6–8 పంగ కర్రలు ఏర్పాటు చేసి ట్రైకోడెర్మా వంటి జీవ శిలీంద్ర నాశనుల

మిగతా 3వ పేజీలో.......

# అజొల్లా పెంచే విధానం-ఉపయోగాలు

అజొల్లా ఫెర్న్ జాతికి చెందింది. బావుల్లో, నీటి కొలనుల్లో, కాలువల్లో నీటితో నిండిన వరిచేలలో ఇది సహజంగా పెరుగుతుంది. అజొల్లా నీలి, హరిత ఆల్గేతో సహజీవనం చేస్తుంది. వీటి సమూహం వల్ల వరిచేలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. హెక్టారుకు 15–30 కిలోల నత్రజని అందుతుంది. అలాగే నేలకు బయోమాస్ సమకూరుతుంది. అజొల్లా బాగా పెరగడానికి ఉష్ణోగ్రత, నీరు అందుబాటులో ఉండటం, నియంత్రిత ఇరిగేషన్, భాస్వరం అందుబాటులో ఉండటం ప్రధానంగా అవసరం.

పాడిపశువులకు, జలచరాలకు, కోళ్ళకు కావాల్సిన పోషకాలన్నీ అజొల్లా అందించగలదు. వీటి నుంచి అత్యధిక స్థాయిలో బయో మాస్ ఉత్పత్తవుతుంది. కనుక పాడిపశువుల మేతకు, దాణా అవసరాలు తీర్చడానికి కూడా ఇది చక్కటి ప్రత్యామ్నాయం.

రైతులు ఇళ్ళల్లో చిన్న పెరటినేలల్లో అజొల్లాను తేలికగా, చౌకగా పెంచి వాడుకోవచ్చు. అందువల్ల ఇది చిన్న, సన్నకారు రైతులకు, భూమి లేని పేదలకు చక్కటి ఆదాయ వనరు కాగలదు. కావున వ్యవసాయానికి, వ్యవసాయేతర ఆదాయానికి ఇది తోడ్పడుతుంది. ఈ నేపథ్యంలో చిన్న, సన్నకారు రైతులకు అజొల్లా ఉత్పాదనలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారు మంచి ఆదాయాన్ని పొందగలుగుతారు.

**అజొల్లాతో బహుళ ప్రయోజనాలు :**

1. ఇది నేలలోని సేంద్రియ కర్బనం, సేంద్రియ పదార్థాలను ద్విగుణీకృతం చేస్తుంది.
2. వరి పంటకు ఎకరాకు 15 నుంచి 30 కిలోల నత్రజనిని అందిస్తుంది.
3. వరిలో పెరుగుదల, ఉత్పాదకతను పెంపొందిస్తుంది. కావాల్సిన పోషకాలు, అమైనో ఆమ్లాలు, విటమిన్–ఎ, విటమిన్–బి వంటి వాటిని అందిస్తుంది.
4. పాడిపశువులకు, చేపలకు మంచి సమగ్రదాణాగా పని చేస్తుంది. దీని వల్ల పశువుల్లో పాల ఉత్పత్తి, పక్షుల్లో గుడ్లు, మాంసం ఉత్పత్తులతో వృద్ధి అవుతాయి.

**అజొల్లా పెంచే విధానం :**

1. అజొల్లా పెంపకానికి ఎంపిక చేసుకున్న ప్రదేశంలో కలుపులేకుండా శుభ్రం చేయాలి.
2. 10మీ. ఎత్తైన నిర్మాణం (2.25 × 1.5 మీ) కొలతలతో గుంతను నిర్మించాలి. ఇటుకలు ఉపయోగించి శాశ్వతకట్టడాన్ని కూడా తయారుచేసుకోవచ్చు.
3. గుంతలో లోపలి భాగంలో ప్లాస్టిక్ షీట్‌లతో అన్ని వైపులా కప్పి మొక్కల వేర్లలోనికి చొచ్చుకొని పోకుండా అదుపుదల ఏర్పాటుచేయాలి.
4. 2.7×1.8 మీ సైజు సిల్పాలిన్ షీటు ఏర్పాటు చేసి, ఆషీటు అంచులు గుంతపైకి వచ్చేలా అన్ని వైపులా మేకులతో గట్టిగా అమర్చాలి.
5. 30–35 కిలోలు, 5.5–7.5 పి.హెచ్ గల సారవంతమైన మట్టిని హెచ్చుతగ్గులు లేకుండా గులక రాళ్ళు, పెడ్డలు లేకుండా గుంతలో నింపాలి.

6. పేడస్లర్రీని తయారు చేసుకొని 4–5 కిలోల పశువుల పేడను, 15–20 లీ. నీటిలో కలిపి స్లర్రీని హెచ్చుతగ్గులు లేకుండా మట్టిపై, నేలపై చల్లాలి.

7. గుర్తింపు పొందిన ఏజెన్సీ నుంచి సేకరించిన అజొల్లా మాతృకల్చరును 1–1.5 కిలోల చొప్పున నిలిచిఉన్న నీటిలో పలుచగా పరచాలి.

8. నిర్మాణపై/గుంతపై నైలాన్ నెట్ కట్టి, పెడ్డలు, ఆకులు పడకుండా జాగ్రత్తచేయాలి.

9. 7–10 రోజుల్లో అజొల్లా ప్రవర్థనం చెందుతూ మొత్తం గుంత అంతా నిండుతుంది. 1 కిలో మాతృక నుంచి 8–10 కిలోల అజొల్లా తయారవుతుంది. 7వ రోజు నుంచి అజొల్లా బయోమాస్‌ను సేకరించి ఉపయోగించుకోవచ్చు.

10. ప్రతి 6 నెలలకొకసారి మట్టి, పేడస్లర్రీ మారుస్తూ ఉండాలి.

**అజొల్లా ఉత్పాదన నిర్వహణ సంరక్షణ :**

1. అజొల్లా పెంపకానికి ఉద్దేశించిన ప్రదేశానికి ప్రత్యక్షంగా సూర్యరశ్మి సోకకూడదు. అలాగే పూర్తిగా నీడ కూడా ఉండకూడదు.
2. 30 సెం.గ్రే. ఉష్ణోగ్రత కన్నా తక్కువ ఉష్ణోగ్రత లభ్యమయ్యే చోట అజొల్లా బాగా పెరుగుతుంది. అందువల్ల వేసవికాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి.
3. అజొల్లా పెంచే ప్రదేశం పరిశుభ్రంగా ఉంచాలి.
4. గుంత అంతా కనీసం 5 సెం.మీల ఎత్తు నీరు నిలిచి ఉండాలి.
5. పది రోజులకొకొసారి మొక్కల్లో పావువంతు నీటిని గుంత నుంచి తొలగించి తిరిగి పరిశుభ్రమైన నీటితో ఉంచాలి.
6. అలాగే ప్రతి 2 నెలలకు కనీసం 5 కిలోల మట్టిని గుంత అన్నివైపుల నుంచి తొలగించి శుభ్రమైన మట్టితో నింపి హెచ్చుతగ్గులు లేకుండా పరవాలి.
7. ఏడవ లేదా ఎనిమిదవ రోజు నుంచి ఎప్పటికప్పుడు అజొల్లా బయోమాస్‌ను నిరంతరాయంగా సేకరిస్తూ గుంతలో అధికంగా పెరుగుదలను నియంత్రించాలి. లేకపోతే బయోమాస్ కుళ్ళిపోయే ప్రమాదముంది.

**వరిలో అజొల్లా ప్రాధాన్యత :**

అజొల్లాతో వరి చేలలో సేంద్రియ పదార్థం సమకూరుతుంది. ఆర్గానిక్ కార్బన్ తగినంతగా నేలలో పెంపొందడానికి, నత్రజని సరఫరా సరిపడినంత జరగడానికి సేంద్రియ ఎరువులు చాలా అవసరం. అయితే సేంద్రియ ఎరువులు లభ్యత చాలా తక్కువగా ఉంది. అయితే రసాయన ఎరువులు చాలా ఖర్చుతో కూడుకున్నవి అందువల్ల అజొల్లాను చౌకగా పెంచడమే కాక నత్రజనిని అతి తక్కువ సమయంలో నేలలో స్థిరీకరించవచ్చు. ఆరకంగా రైతు ఆదాయానికి తగిన విధంగా, పర్యావరణానికి సురక్షితంగా సేంద్రియ పదార్థాం, నత్రజనిని వరిచేలలో అందించడం నేలసారాన్ని పెంచడంలో అజొల్లా ఎంతో ప్రధానమైంది.

**వరి నాటడానికి ముందు :**

ఎకరాకు 10 కిలోల చొప్పున అజొల్లాను 50 కిలోల సూపర్ ఫాస్పేట్‌తో కలిపి చేనులో 5 సెం.మీ ఎత్తులో నీరు నిలిచేటట్లు ఏర్పాటు చేసి చల్లాలి. 3 వారాల్లో అజొల్లా ప్రవర్థనం చెందుతుంది. ఒక ఎకరా నేల నుంచి 3 టన్నుల బయోమాస్ లభ్యమవడమే కాక నేలకు 15–30 కిలోల నత్రజని సరఫరా అవుతుంది.

**నాటిన తర్వాత :**

చేనులో వరినాట్లు వేసిన 7 నుంచి 10 రోజుల తర్వాత ఎకరాకు 5 కిలోల చొప్పున చేనంతా చల్లాలి 2 నుంచి 3 వారాల్లో అజొల్లా కల్చర్ ప్రవర్థనం చెంది దట్టమైన చాపవలే పరుచుకుంటుంది. ఆ తర్వాత చేతిత కలుపుతొలగిస్తూనే అజొల్లాను కూడా తొలగించి చేనులో పూర్తిగా కుళ్ళిపోయేలా వరిలేయాలి. చివికిపోయిన అజొల్లా బయోమాస్ అత్యంత విలువైన సేంద్రియ పదార్థాలను, పోషకాలను నేలకు అందిస్తుంది.

**ఎస్.పావని,** థారూర్ (మం.), రంగారెడ్డి
**డా.ఎం.మధు,** క్రీడా, సంతోష్‌నగర్.

**అన్నదాత సౌజన్యంతో....**

**ఇంటింటా గోమాత- ఆ ఇంట సిరుల పంట**



## "సుస్థిర సేద్యంతోనే సురక్షిత ఆహారం" ప్రచార కార్యక్రమంలో మనం నగరాలలో ఏం చేయగలం...

❖ కార్యాలయాల్లో, స్కూల్స్‌లో, కళాశాలల్లో మీటింగులు ఏర్పాటు చేయవచ్చు. వివిధ చోట్ల పోస్టర్లు, స్టిక్కర్లు, అంటించవచ్చు. వీడియోలు ప్రదర్శించవచ్చు.

❖ గ్రామాలకు వెళ్ళి రైతులలో సేంద్రియ వ్యవసాయ అవసరాన్ని గురించి విస్తృత ప్రచారం చేయవచ్చు. సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించవచ్చు. నగరంలో సేంద్రియ ఉత్పత్తులతో మేళాలు నిర్వహించవచ్చు.

❖ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులకు అవసరమైన మద్ధతు అందించాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేయవచ్చు.

❖ 'ఇంటి పంట'ను పండించుకోవచ్చు. దీని వల్ల ఆరోగ్యకరమైన కూరగాయలు, పండ్లు అందుతాయి. వ్యవసాయంలో కష్టనష్టాలు అర్థమవుతాయి.

ప్రచార కార్యక్రమాన్ని గురించి చర్చించేందుకు :
సుస్థిర వ్యవసాయ కేంద్రం (సి.ఎస్.ఎ.) కార్యాలయాన్ని, రైతు స్వరాజ్య వేదిక కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.
ఫోన్ : 040–27017735, csa@csa-india.org
ఫోన్ : 9032730503 (రాజా కుమార్) rsv.telangana@gmail.com


**చదవండి !** **చదివించండి !!** **చందాదారులు కండి !!!**

సంవత్సర చందా రూ. **300/-** మాత్రమే

**సుస్థిర వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, రాబోయే తరాలకు పరిశుభ్రమైన గాలి, నీరు, నేల అందించేందుకు కృషి చేసే ప్రకృతి వ్యవసాయ ప్రేమికుల చిరకాల స్వప్నం**

**సుస్థిర వ్యవసాయ మాసపత్రిక**
**చందాలకు, ప్రకటనలకు సంప్రదించండి**
**ఎడిటర్, 'ప్రకృతినేస్తం',**
**6–2–959, దక్షిణ భారత హిందీ ప్రచార సభ కాంప్లెక్స్**
**ఖైరతాబాద్, హైదరాబాద్ – 500 004.**
ఫోన్ : **040–23395979**, సెల్ : **96767 97777**

# ఒకే భారత మార్కెట్ కావాలి

- స్వామినాథన్ అంతరంగం

ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాల కాలపరిమితి 2015 సంవత్సరంతో ముగుస్తుంది. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి దశాబ్దానికి ఈ సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలు మరింత ఊపునిస్తాయి. సుస్థిర అభివృద్ధి అంటే పర్యావరణం మరియు ఆర్థిక స్థిరత్వంతో బాటు సామాజిక మరియు స్త్రీ, పురుష సమానతపై ఏకకాలంలో దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుంది. హిమాలయ పర్వత సానువుల్లోని భూటాన్ వంటి అతి చిన్న దేశంలో స్థూల జాతీయ సంతోషం అనే భావన కూడా సుస్థిర అభివృద్ధి సూచికలలో ఓ ముఖ్యభాగంగా ఉండటం గమనార్హం.

అందువల్ల 2025 సంవత్సరం నాటికి ప్రపంచంలో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించని సంతృప్తికర లక్ష్య సాధన అనేది అత్యంత ప్రాముఖ్యం గల అంశం. ఆహార ధాన్యాలు సమృద్ధిగా పండించే దేశాలకే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది కానీ కేవలం తుపాకులు, ఆయుధాలు తయారు చేసే దేశాలది కాదని ధరల ఒడిదుడుకులు స్పష్టంగా సూచిస్తున్నాయి.

ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రధాన పంటల ఉత్పత్తినీ, ఉత్పాదకతనూ పెంచడానికి మరియు జాతీయ భద్రతా పెంచడానికీ మరియు జాతీయ భద్రతా చట్టాన్ని సమర్థవంతంగా అమలుచేయడానికి సకల ప్రయత్నాలు సాగించాలి. ప్రతి ఒక్కరికీ ఆహార లభ్యత చట్టపరమైన హక్కును కల్పించే ఈ చట్టం ఎంతో ముఖ్యమైంది. వ్యవసాయం పల్లె ప్రజల్లో అత్యధికులకు జీవన భద్రత కల్పిస్తున్నందున, 2015లో ఈ రంగంలో నిర్వర్తించవలసిన కర్తవ్యాలను కార్యక్రమాలను సూచించదలచాను. దీనికి సంబంధించి ముఖ్యంగా ఆరు అంశాలపై అత్యవసరంగా దృష్టిని కేంద్రీకరించవలసి ఉంది. భూసారాన్ని పరిరక్షించడమేగాక, నిరంతరాయంగా భూముల ఫలదాయకతను పెంపొందించడం మొదటిది. దీనికి గాను భూముల భౌతిక, రసాయనిక మరియు సూక్ష్మజీవశాస్త్ర విజ్ఞానానికి సంబంధించిన అంశాలపై ఏకకాలంలో శ్రద్ధ వహించాలి. అంతేగాక మేలైన భూములను సేద్యం కోసమే ప్రత్యేకించేందుకు మనం చర్యలు చేపట్టాలి. 2015ను అంతర్జాతీయ నేల / మట్టి సంవత్సరంగా ప్రకటించినందున ఈ అంశానికి ప్రాధాన్యమివ్వాలి. భూసార పరిరక్షణ మరియు భూమి ఫలదాయకతను పెంచడంపైనే సుస్థిర ఆహార భద్రత ఆధారపడి ఉన్నందున నేలల సారాన్ని పెంచడానికి అత్యధిక ప్రాధాన్యమివ్వాలి.

**వాన నీటి నిల్వ మరియు నదీజలాలు, ఇతర ఉపరితల జలాలు, భూగర్భ జలాలు, శుద్ధి చేసిన మురుగు నీరు, సముద్ర జలాలను సమర్థవంతంగా వినియోగించు కోవడానికి సమగ్ర దృష్టి పెట్టడం ద్వారా సాగునీటి భద్రత సాధించడమనేది రెండో ముఖ్యాంశం.** ఇళ్ళు, సేద్యపు భూముల్లో, అనువైన ఇతర చోట్ల వాననీటి నిల్వను దేశవ్యాప్తంగా తప్పనిసరి కార్యక్రమంగా చేయడం అవసరం. ప్రపంచ జలవనరులలో సముద్రపు నీరు 97 శాతంగా ఉన్నందున తీరం వెంబడి ఎంఎస్ఎస్ఆర్ఎఫ్ చేసినట్లుగా సముద్రజలాలలో చేపలు, రొయ్యలు ఇతర మత్స్య సంపదసాగును ప్రోత్సహించాలి.

**దేశంలో ఆయా ప్రాంతాలలో నెలకొన్న భౌగోళిక, శీతోష్ణ పరిస్థితులకు, వ్యవసాయ, జీవావరణ, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు అనువుగా రైతులకు సేద్యపు పనులు సులువు చేసేందుకు అనువైన సాంకేంతిక నైపుణ్యాన్ని మరియు పరికరాలను అందించడమనేది మూడో ముఖ్యాంశం.** సాంకేతిక నైపుణ్యం మార్పుకు ఎంతో దోహదపడుతుంది. అందువల్ల **యువతను సేద్యపు రంగం ఆకర్షించి, నిలిపి వుంచేందుకు గాను సేద్యపు రంగంలో జీవ సాంకేతిక పరిజ్ఞానాన్ని, సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని, సమాచార సాంకేతిక విజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలో అత్యధిక యాంత్రీకరణరు ప్రవేశపెట్టి లాభదాయకతను పెంచడం మూడో ముఖ్యాంశం.**

**రైతులకు తగిన, సముచితమైన రుణ సదుపాయాలు మరియు బీమా సౌకర్యాలు కల్పించడం నాలుగో ప్రధానాంశం.** జాతీయ రైతు కమిషన్ సిఫార్సు చేసిన విధంగా రైతులకు 4 శాతం లేదా అంతకంటే తక్కువ శాతం వడ్డీతో విరివిగా రుణ సదుపాయాలు కల్పించాలి. ఆయా ప్రాంతాల వ్యవసాయ జీవావరణాల ప్రాతిపదికపై రైతులలో సాముదాయిక బీమాను ప్రోత్సహించే విధంగా బీమా నియమ నిబంధనలలో తగిన మార్పులు తేవాలి. భారత ప్రభుత్వం దేశం మొత్తాన్ని ఏకీకృత మార్కెట్‌గా మార్చాలి. భారతదేశమంతా ఒకే మార్కెట్ అయితే రాష్ట్రాల సరిహద్దులనే అవరోధాలనేవి లేకుండా ఎక్కడ గిరాకీ ఉంటే అక్కడికి వ్యవసాయోత్పత్తులను తరలించడానికి వీలవుతుంది. ఈ ఒక్క చర్య వల్ల దేశంలో ఒకే వస్తువుకు వివిధ ప్రాంతాల్లో వేర్వేరు ధరలుండే పరిస్థితి తప్పుతుంది. ముఖ్యంగా త్వరగా పాడయ్యే టమాట, ఉల్లిగడ్డలు, బంగాళ దుంపలను త్వరితంగా గిరాకీ ఉన్న చోట్లకు తరలించడానికి వీలవుతుంది. ధరలలో తీవ్ర ఒడిదుడుకులు, వ్యత్యాసాలూ తగ్గుతాయి.

సేద్యాన్ని ఆర్థికంగా గిట్టుబాటయ్యే వృత్తిగా చేయడంతో మద్దతు మరియు గిట్టుబాటు మార్కెటింగ్ అత్యంత కీలక పాత్ర వహిస్తుంది. పంటలను కనీస మద్దతు ధరలకు కొనడం అనేది రైతు కుటుంబాలకు ఇచ్చే గొప్ప రాయితీ. ప్రభుత్వం ఈ కనీస మద్దతు ధర అనేది జాతీయ రైతు కమిషన్ సిఫార్సు చేసిన విధంగా ఆ పంట సాగుకయ్యే మొత్తం ఖర్చుకు అందులో సగం మొత్తాన్ని కలిపి కనీస మద్దతు ధరగా నిశ్చయించాలి.

చిన్న, సన్నకారు రైతులకు అవసరమైన శక్తిని, ఆర్థిక స్థాయిని కల్పించడమూ ముఖ్యమే. పాడి పరిశ్రమ రంగంలో మరియు ఉత్పత్తిదార్ల కంపెనీలలో సహకార పద్ధతి సమర్థవంతంగా పనిచేస్తున్నందున చిన్న రైతులు సహకార సంఘాలుగా ఏర్పడి లబ్ధిపొందేందుకు తోడ్పడాలి. స్వయం సహాయక బృందాల ద్వారా సాముదాయిక వ్యవసాయాన్నీ ప్రోత్సహించాలి.

వాతావరణంలో మార్పులను ఎదుర్కోవడమనేది ఓ పెను సవాలు కానుంది. సముద్ర మట్టాలు పెరగడం వల్ల కోస్తా ప్రాంతాల్లో పల్లపు ప్రాంతాలు ముంపునకు లేదా నష్టానికి గురయ్యే అవకాశముందని వాతావరణ మార్పులపై అంతర ప్రభుత్వాలు 2014లో ఏర్పరచిన అధ్యయన బృందం తన రెండో నివేదికతో హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం తీర ప్రాంతాలలో అలలు చొచ్చుకు వచ్చి నష్టం వాటిల్లుతూ ఉండటం తాజాగా మనం చూస్తున్నాం.

అందువల్లనే తీర ప్రాంతాలలో నివసించే ప్రజలు సముద్ర నీటిమట్టాలు పెరగడం వల్ల కలిగే కష్టనష్టాల నుండి గట్టెక్కి మనుగడ సాగించడానికి ఎంఎస్ఎస్ఆర్ఎఫ్ 1990 దశకంలోనే కోస్తా ప్రాంత ప్రజలను ఆదుకోవడానికి పరిశోధనా కార్యక్రమాన్ని ప్రారంభించింది. సముద్ర జలాలను చేపలు, రొయ్యల సాగుకు లాభదాయకంగా సమర్థంగా వాడటం, సముద్రపు అలల తాకిడి నుండి రక్షణకు, నీరు రాకుడా అడ్డుకోవడానికి చెట్లు పెంచడం, బండలు, కంకర రాళ్ళు రక్షణగా వాడటం, తీరంలో ఉప్పునీటి మొక్కల పెంపకం ద్వారా నష్ట తీవ్రతను తగ్గించడం వంటి ఎన్నో సాంకేతిక ప్రక్రియల అమలుకు ఎంఎస్ఎస్ఆర్ఎఫ్ పరిశోధనా కార్యక్రమం ద్వారా చర్యలు చేపట్టారు.

గతంలో అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్డ్ 'అమెరికన్ కల' వలె ఇది నా 'భారతీయ కల'. వ ం న మేథకు, సాంకేతిక నైపుణ్యం నవపరిధులు మనముందున్నాయి. దేశంలో హరిత విప్లవం సందర్భంగా సాగించిన రీతిలో అదే దూరదృష్టి, సాహస, ఉత్సాహాలతో ఆహార కొరతను అధిగమించడానికి సమరం సాగిస్తే, అనుకున్న సమయం కంటే ఎంతో ముందుగానే "అందరికీ ఆహారం" అనే బృహత్తర లక్ష్యాన్ని మనం సాధించగలుగుతాం. విజయ పథం దిశలో సాగుదాం. అదే నా భారతీయ కల. ✧

# వ్యవసాయ యాంత్రీకరణ వ్యవసాయ యంత్రపరికరాల ప్రదర్శనశాలలు

**ఎం.సి. రాజమోహన్, మేనేజర్, ఏ.పి. ఆగ్రోస్, హైదరాబాద్**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయంలో మరింత దిగుబడిని పెంచి నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను రైతాంగానికి అందజేయాలన్న సంకల్పంతో **వ్యవసాయ యాంత్రీకరణకు** ప్రతి ఏటా బడ్జెట్‌లో ప్రాముఖ్యం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థకు (ఏ.పి.తెలంగాణ అగ్రోస్) రాష్ట్రీయ క్రిషి వికాసయోజన పథకం కింద ప్రతి జిల్లాలో వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శనశాలలకు నిధులు ఇచ్చి వాటి ద్వారా ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలను రైతుల కోసం ప్రదర్శన, అవగాహన, క్షేత్ర ప్రదర్శనకు చర్యలు తీసుకొంటున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌ని 8 జిల్లాల్లో, తెలంగాణలోని 2 జిల్లాల్లో ఈ ప్రదర్శనశాలలను ఏర్పాటు చేశారు.

| క్ర.సం. | యంత్ర పరికరం వివరాలు | అద్దె వివరాలు రోజుకు (రూ.లు) |
|---|---|---|
| 01. | రోటవేటరు | 1000/- |
| 02. | పోస్ట్‌హోల్ డిగ్గర్ | 500/- |
| 03. | వరినాటు యంత్రం (8 వరుసలు) | 500/- |
| 04. | బడ్‌చిప్ ప్లాంటర్ (2 వరుసలు) | 500/- |
| 05. | వరికలుపు తీసే యంత్రం (3 వరుసలు) | 500/- |
| 06. | మినీ వీడర్ | 500/- |
| 07. | మొక్కజొన్న కోత యంత్రం | 5000/- |
| 08. | వరి కోత యంత్రం | 500/- |
| 09. | వరి గడ్డి మోపులు కట్టే యంత్రం | 1000/- |
| 10. | 9 వరుసల్లో ఎరువు, విత్తనం వేసే డ్రిల్స్ | 300/- |
| 11. | బూమ్ స్ప్రేయరు | 1000/- |
| 12. | వేరుసెనగ పెకిలించి ఆడించు యంత్రం | 500/- |
| 13. | వేరుసెనగ నూర్పిడి యంత్రం | 1000/- |
| 14. | ఆముదం ఒలుచు యంత్రం | 500/- |
| 15. | మొక్కజొన్న ఒలుచు యంత్రం | 500/- |

**ఆధునిక యంత్ర పరికరాలను నామమాత్రపు అద్దె ప్రాతిపదికన రైతులకు అందజేస్తారు. రైతులు ట్రాక్టరు, డీజల్, కూలీల ఖర్చు తామే భరించాలి. కనీసం పదిరోజుల అడ్వాన్సు చెల్లించాలి.**

**వ్యవసాయ ప్రదర్శనశాలల వివరాలు**

| క్ర.సం. | నెలకొల్పిన ప్రదేశం | ఫోన్ నెం. |
|---|---|---|
| | **ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతీయ కార్యాలయాలు** | |
| 01. | విజయనగరం | 9848567010 |
| 02. | ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా | 9948098534 |
| 03. | గుంటూరు | 9848075860 |
| 04. | నెల్లూరు | 8897509291 |
| 05. | చిత్తూరు | 8499820006 |
| 06. | అనంతపురం | 9948662522 |
| 07. | కర్నూల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ | 9948076864 |
| | **తెలంగాణలోని ప్రాంతీయ కార్యాలయాలు** | |
| 01. | చింతల్, హైదరాబాద్ (రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు) | 9848480982 |
| 02. | జగిత్యాల, కరీంనగర్ జిల్లా | 9948436653 |

రాష్ట్రస్థాయి సాంకేతిక కమిటీల ద్వారా ప్రతి జిల్లాలోని పంటలు, నేల స్వభావం వంటివి దృష్టిలో ఉంచుకొని ఆయా జిల్లాలకు అవసరమైన ఆధునిక యంత్ర పరికరాలను ఏ.పి.ఆగ్రోస్ సంస్థ తమ వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శనశాలలో ఉంచారు. రోటవేటర్లు, పోస్ట్‌హోల్ డిగ్గర్, వైబ్రో కల్టివేరు, ఎరువు, విత్తనం వేసే సీడ్‌డ్రిల్స్, వరిగడ్డి మోపులు కట్టే యంత్రాలు, బూమ్‌స్ప్రేయర్లు, మొక్కజొన్న కోత యంత్రాలు, వేరుసెనగ, ఆముదం ఒలుచు యంత్రాలు, వేరుసెనగను పెకిలించి ఆడించే యంత్రాలు, వేరుసెనగ నూర్పిడి యంత్రాలు మొదలైనవి సుమారుగా రూ.3 కోట్ల విలువైన యంత్రా పరికరాలను ఆయా జిల్లాల అవసరాలకనుకూలంగా ప్రదర్శనశాలలో ఉంచారు. రైతులు తమతమ జిల్లాల్లోని వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శనశాలలను సందర్శించి వారి అవసరాల మేర అందుబాటులో ఉన్న ఆధునిక యంత్ర పరికరాలను నామమాత్రపు అద్దె చెల్లించి ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని వినియోగించుకోవాలి. చిన్న, సన్నకారు రైతులకు ఇది ఒక మంచి అవకాశం. అభ్యుదయ రైతులు ఈ ప్రదర్శనశాలలను సందర్శించి, ఆధునిక యంత్రపరికరాలపై అవగాహన పెంపొందించుకొని వ్యవసాయ యంత్రీకరణ సబ్సిడీ పథకాల్లో తమకు కావాల్సిన యంత్రపరికరాలను పొందవచ్చు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకాలు, సబ్సిడీ వివరాలు, వివిధ యంత్ర పరికరాల ఉపయోగాలు తెలుసుకోవాలన్న రైతాంగం తెలుగులో వాడుకలో ఉన్న www.harithafarmmachinery.com వెబ్‌పైట్‌ను సందర్శించి ఉచితంగా వివరాలు పొందవచ్చు.

వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంత్రపరికరాల ప్రదర్శనశాలల విశిష్టనతు రైతులకు తెలియజేసి వ్యవసాయ యాంత్రీకరణ పథక ఫలాలను అందరూ అందుకునేలా తమవంతు కృషిచేయాలి.

## సేంద్రియ వ్యవసాయం - ఒక ప్రాథమిక అవగాహన

1వపేజీ తరువాయి

పండ్ల చెట్లను ఎంపిక చేసుకున్న తర్వాత వాటిని 10-12 మీ. దూరంలో చతురస్రాకారంలో నాటాలి. దీర్ఘకాలిక పండ్ల చెట్ల మధ్యప్రదేశంలో స్వల్పకాలిక పండ్ల చెట్ల మధ్యప్రదేశంలో స్వల్పకాలిక పండ్ల చెట్లను నాటాలి. పొలం అంచులవెంట దీర్ఘకాలిక కలప వృక్షాలను నాటాలి.

అనేక రకాల నత్రజనిని స్థిరీకరించి పచ్చిరొట్ట ఎరువునిస్తాయి. పశువులకు మేతగా కూడా పనిచేస్తాయి.

కంచె అంచుల వెంట ప్రాకే తీగ జాతి కూరగాయలను సాగు చేస్తే కూరగాయలు కుటుంబావసరాలు తీరుతాయి.

వివిధ రకాల పండ్ల చెట్లను నాటే ముందు, భూసారం, భూమి రకం, ఉష్ణోగ్రత పరిస్థితులు, నీటి సౌకర్యం, మార్కెటింగ్ సౌకర్యం వంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలి.

**ప్రయోజనాలు**

- ◻ మంచి వాతావరణ పరిస్థితులు సృష్టించబడతాయి.
- ◻ ఒక పంట నష్టపోతే, ఇతర పంటల నుంఇ వచ్చే ఆదాయం నష్టాన్ని పూరిస్తుంద.
- ◻ ఒక పంట ఇతర పంటలకు ఎర పంటగా పనిచేసి పురుగులు, తెగుళ్ళను సహజంగా నివారిస్తాయి.
- ◻ సంవత్సరంలో అనేక నెలలు ఆదాయం పొందవచ్చు.
- ◻ పంట పెరుగుదలకవసరమయే పోషకాలు సహజంగా లభిస్తాయి.
- ◻ పశువుల మేత కూడా లభిస్తుంది.

**అంతర పంటలు**

**ముఖ్య పంటలతో సహచర పంటలను సాగు చేయడం :** ముఖ్యపంటల మధ్య ఖాళీ స్థలం సద్వినియోగమవుతుంది. ముఖ్యపంట కన్నా వేగంగా పెరిగే అంతర పంటలను ఎంపిక చేయాలి. అంతర పంటలు ముఖ్యపంటతో పోటీపడరాదు. అవి గాలిలో నత్రజనిని కూడా స్థిరీకరించగలిగాలి.

**ఉదా :**

◻ వర్షాధార భూముల్లో ముఖ్య పంటగా వేరుశనగను పండిస్తే, పెసర, మినుము, కంది పంటలను అంతర పంటలుగా పండించాలి.

| ముఖ్య పంట | అంతర / సహచర పంట |
|---|---|
| బూడిదగుమ్మడి | పాలకూర |
| క్యాబేజి | బీట్‌రూట్ |
| క్యారట్ | టమాట, బఠాణి, ఉల్లి |
| దోస | చిక్కుల్లు, ముల్లంగి |
| బంగాళదుంప | బఠాణి |
| ముల్లంగి | బఠాణి |
| టమాట | క్యారట్, ఉల్లి |

- ◻ కొబ్బరి తోటల్లో అరటి, కర్రపెండలం, పసుపు పంటలను అంతర పంటలుగా పండించాలి.
- ◻ పసుపు పంటలో ఉల్లి, మిరప, కంద, తీగజాతి కూరగాయలు, ఆముదం పంటలను అంతరపంటలుగా పండించాలి.

**ఉపయోగాలు :**

- ◻ పంట దిగుబడి పెరుగుతుంది
- ◻ గాలిలో నత్రజనిని స్థిరీకరించి ఇతర పంటలకు అందుబాటులోకి తెస్తుంది.
- ◻ అంతర పంటలు ముఖ్యపంటకు ఎరపంటగా పనిచేస్తాయి.
- ◻ కలుపు పెరుగుదలను నియంత్రిస్తుంది.
- ◻ అంతరపంటలు సుర్యరశ్మిని భూమిలోపలికి ప్రసరించకుండా చేస్తాయి. అందువలన భూమి సంరక్షించబడుతుంది.

'ప్రకృతినేస్తం', సౌజన్యంతో...

## తుపాకి వదిలిపెట్టి.. నాగలి పట్టి

2వ పేజీ తరువాయి....

వాడకం వంటి అత్యధునిక సాంకేతిక పద్ధతులను జోడించి తక్కువ నీటితో, తక్కువ కూలీలతో, తక్కువ శ్రమతో ఎక్కువ లాభాలు గడిస్తున్నారు.

ఒక పంట పూర్తికాగానే తన క్షేత్రంలో గొర్రెల మందను తోలి నేల సారాన్ని కోల్పోకుండా నేలను కాపాడుకుంటారు. ప్రతిసంవత్సరం తప్పనిసరిగా గొర్రెల పెంట పెట్టిస్తుంటారు.

కొమరెల్లి గత సంవత్సరం నుండి రసాయనిక ఎరువుల ద్వారా పండించిన కూరగాయలలో విషతుల్య అవశేషాలుంటున్నాయని, దీనివల్ల మానవులలో కొత్తకొత్త రోగాలు వస్తున్నాయని తెలుసుకున్నారు. సేంద్రియ వ్యవసాయం చేయాలని నిర్ణయించుకుని ఆవులను కొని తెచ్చుకుని జీవామృతం, వేపగింజల కషాయం వంటి సహజసిద్ధ పద్ధతుల ద్వారానే కూరగాయలను పండించాలని క్రమక్రమంగా రసాయనిక పురుగుమందులను తగ్గించడం మొదలుపెట్టారు. మార్కెట్ ధరలు కలసి రాకున్నా అధిక దిగుబడులు, తక్కువ కూలీల ఖర్చు కారణంగా నికరాదాయం సంతృప్తికరంగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి సమాజానికి, యువతరానికి వ్యవసాయమే మేలైన వృత్తి అని సందేశమిస్తున్నారు మన కొమరెల్లి. కూరగాయల సాగు చేపట్టే ప్రతి రైతు కొమరెల్లి క్షేత్రాన్ని సందర్శించి చాలా మెళకువలు కొమరెల్లిగారిని 9985552094 ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చు. **- ఆదిరెడ్డి,** 'రైతునేస్తం' ప్రతినిధి.

**'రైతునేస్తం సౌజన్యంతో.........,**

# వాకుడు (నేల ములక)

**ఇంగ్లీషు పేరు : ఎల్లో బెర్రీ నైట్‌షేడ్, శాస్త్రీయ నామం : సొలానం జాంతోకార్పమ్ (=సూరటైన్స్), కుటుంబం : సొలనేసి**

వాకుడు వంగ కుటుంబానికి చెందిన నేలబారుగా పెరిగే ముండ్లు కలిగిన బహువార్షిక మొక్క. ఆకులు కణుపునకు ఒకటి చొప్పున అండాకారంలో ఉండి, 6-10 నొక్కులు కలిగి ఉంటాయి. పుష్పాలు వంగపండు రంగులో ఉంటాయి. ఫలాలు గుండ్రంగా ఉండి, లేతగా ఉన్నప్పుడు లేత ఆకుపచ్చ, తెలుపు చారలను కలిగి ఉంటాయి. ఫలాలు బాగా పండినప్పుడు పసుపు రంగులో ఉంటాయి. పుష్పాలు, ఫలాలు సంవత్సరం పొడవునా లభిస్తాయి.

**లభించే ప్రదేశాలు :**

వాకుడు ఇసుక నేలలోనూ, బీడు భూములలోనూ, గ్రామాలలో కంచెల వెంబడీ కలుపు మొక్కగా పెరుగుతుంది. ఈ మొక్క అన్ని భాగాలనూ ఆయుర్వేద వైద్యంలో, మందుల తయారీలో ఉపయోగిస్తారు.

**రసాయన పదార్థాలు :**

వాకుడు మొక్కలో సొలనైడ్, సొలన్‌కార్పైన్, డిస్‌జనిన్, స్టిరాడ్స్, ఆల్కలాయిడ్స్, సాపోనైన్స్, అమైన్ ఏసిడ్స్ వంటి అనేక రసాయనాలు ఉంటాయి.

**వాకుడు ఉపయోగాలు :**

- ❖ వాకుడు మొక్కలో ఉన్న రసాయనాలు చాలా శక్తివంతమైనవి. అందువలన ఈ మొక్కను వ్యవసాయంలో, సస్యరక్షణలో, పురుగుల నియంత్రణ కోసం రైతులు ఉపయోగించుకోవచ్చు.
- ❖ వాకుడు మొక్క కషాయానికి ఆవాల పంటలో వచ్చే ఆల్టర్‌నేరియా ఆకుమచ్చ తెగులును నియంత్రించే లక్షణాలు ఉన్నాయని డా॥ గులేరియా (2008) పరిశోధనలో నిరూపితమైనది. ఈ ఆకు మచ్చ తెగులు క్యాబేజీ, క్యాలీఫ్లవర్, ముల్లంగి పంటలను కూడా ఆశిస్తుంది.
- ❖ ఈ మొక్క అంతటా ముండ్లు ఉండట వలన, ఉపయోగించడంలో రైతులకు మెళకువ అవసరం.

మొక్కను వివిధ ఆకుల ద్రావణంలో ఉపయోగించి పంటలపై వచ్చే రసం పీల్చే పురుగుల నివారణలో ఉపయోగించవచ్చు. ఈ మొక్కను వ్యవసాయంలో ఉపయోగించే పద్ధతులపైన మరింత విస్తృత పరిశోధనలు అవసరం ఉంది.

సుస్థిర వ్యవసాయ కేంద్రం సౌజన్యంతో....

**రచనలు పంపండి!**

- ※ రసాయనిక,పురుగు మందులు, ఎరువులు వాడకుండా వ్యవసాయం చేస్తున్న రైతు సోదరులు వారి అనుభవాలను,సాధించిన ఫలితాలను నోఫాకు రాసి పంపండి. మీ అనుభవాలు ఇతర రైతులకు ఉపయోగపడతాయి.
- ※ సుస్థిర వ్యవసాయ పద్ధతులలో వ్యవసాయం చేసేందుకు రైతులను ప్రోత్సహిస్తున్న సంస్థలు కూడా వారి అనుభవాలను, రైతులకు అందించవలసిన సూచనలను నోఫాకు వ్రాసి పంపండి.
- ※ సస్యరక్షణలో,అంతరకృషిలో, నీటి యాజమాన్యంలో, అనుసరిస్తున్న నూతన పద్ధతులనూ, నూతన ఆవిష్కరణలనూ ఇతర రైతులకు అందించేందుకు తగిన సమాచారాన్ని నోఫాకు రాసి పంపండి.

**నేచురల్ ఆర్గానిక్ ఫార్మర్స్ అసోసియేషన్ (నోఫా) డోర్ నెం. 40-2-16, చుక్కపల్లి వారి వీధి, లక్ష్మీపేట, విజయవాడ - 520 010, ఫోన్: 9949228799**

**సందేహాలు తీర్చుకోండి!**

రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకుండా సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయ, చేస్తున్న, చేయాలనుకున్న రైతులు వివిధ పంటల సస్యరక్షణ విషయంలో తమ సందేహాలను సుస్థిర వ్యవసాయ కేంద్రం కార్యాలయానికి ఫోన్ చేసి, శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకోచ్చు.

**ఫోన్ నెం. 040-27017735 / 27014302**




RNI NO. APBIL/2010/34727,Dt, 15-12-2010
Permitted to post under concessional rates wide Lr No. vj/140/2015-17

## ప్రకృతి సేద్యంలో ప్రకాశిస్తున్న యువ కిరణం

### తొలిపంటలోనే అధిక దిగుబడి !

**రసాయన ఎరువులు క్రిమిసంహారక మందుల వల్ల పెట్టుబడి పెరుగుతున్నా నికరాదాయం తగ్గిపోతుండడంతో సాగు నానాటికీ కష్టతరమవుతోంది. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లాలో పలువురు రైతులు ప్రకృతి సేద్యం చేపట్టి రాణిస్తున్నారు. పాలేకర్ వద్ద శిక్షణ పొందిన పలువురు యువ రైతులు దేశవాళీ ఆవులను సమకూర్చుకొని ప్రకృతి వ్యవసాయంలో చక్కని ఫలితాలు సాధించవచ్చని నిరూపిస్తున్నారు. సేద్యాన్ని ఆశావహమైన వృత్తిగా మలచుకుంటూ తోటి రైతాంగంలో స్ఫూర్తిని నింపుతున్న యువ రైతుల్లో పంచలింగాల సూర్యప్రకాశ్‌రెడ్డి ఒకరు. వ్యవసాయ సంక్షోభానికి సరైన పరిష్కారం - సేద్య పద్ధతిని ప్రకృతికి అనుగుణంగా మార్చుకోవడంలోనే ఇమిడి ఉందని సూర్యప్రకాశ్ రెడ్డి అనుభవం చాటిచెబుతోంది.**

'జీవించు ఇతరులను జీవించనివ్వు' ఇదీ ప్రకృతి సూత్రం. ఈ సూత్రాన్ని మనసా వాచా కర్మణా నమ్మి ధైర్యంగా ముందడుగేసిన రైతు బతుకూ పచ్చగా ఉంటుంది. విద్యాధిక యువ రైతు పంచలింగాల సూర్యప్రకాశ్‌రెడ్డి ప్రకృతి సేద్య అనుభవాలే అందుకు నిదర్శనం. కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం తాపలకొత్తూరు గ్రామం ఆయన స్వగ్రామం. కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయం నుంచి ఎమ్మెస్సీ (వృక్షశాస్త్రం) చదివిన సూర్యప్రకాశ్ తర్వాత ఒక రసాయనిక ఎరువుల కంపెనీలో కొంతకాలం ఉద్యోగం చేశాడు. తమకున్న పదెకరాల తేలిక పాటి భూమికి డ్రిప్ సదుపాయం ఏర్పాటు చేసుకొని సూర్యప్రకాశ్ తండ్రి రాఘవరెడ్డి, సోదరుడు రాజశేఖరరెడ్డి రసాయనిక వ్యవసాయ పద్ధతుల్లో చీనీ (బత్తాయి), వేరుశనగ తదితర పంటలు పండించేవారు. ఎప్పటికప్పుడు నిపుణుల సూచనల మేరకు అందుబాటులోకి వచ్చిన కొత్త ఉత్పాదకాలను వాడినప్పటికీ ఖర్చుకు తగిన ఆదాయం రాకపోగా నానాటికీ పరిస్థితి దిగజారుతుండడం సూర్యప్రకాశ్‌ను కలవపరచింది. ఈ పూర్వరంగంలో సాగును గిట్టుబాటుగా మార్చుకునే లక్ష్యంతో ప్రత్యామ్నాయ సేద్య పద్ధతులపై దృష్టి సారించాడు.

**యువ రైతు జీవితాన్ని మార్చేసిన శిక్షణ :**

పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయోద్యమకారుడు సుభాష్ పాలేకర్ ప్రకృత్తి వ్యవసాయ గ్రంథాలను అధ్యయనం చేశాడు. 2013లో మహబూబ్‌నగర్‌లో పాలేకర్ శిక్షణ తరగతులకు హాజరై లోతుపాతులను ఆకళింపుచేసుకున్నాడు. రోజుకు 10 గంటల చొప్పున ఐదు రోజులు కొనసాగిన ఈ శిక్షణ అతని జీవితాన్నే మార్చేసిందంటే అతిశయోక్తి కాదు. నవంబర్ నుంచి ప్రకృతి సేద్యానికి శ్రీకారం చుట్టాడు. నాలుగు దేశవాళీ ఆవులను కొనుగోలు చేసి వాటి మూత్రం, పేడతో బీజామృతం, జీవామృతం, ఘనజీవామృతం తయారుచేసుకొని వాడుతున్నారు. చీడపీడల అదుపునకు నీమాస్త్రం, అగ్ని అస్త్రం, బ్రహ్మాస్త్రం, దశపర్ణి కషాయాలను పాలేకర్ సూచించిన ప్రకారం స్వంతంగా తయారుచేసుకొని వాడుతున్నాడు. తొలి ఏడాదే గణనీయమైన ఫలితాలు సాధించి గ్రామంలో రైతులను ఆశ్చర్యంలో ముంచెత్తారు.

**అధిక దిగుబడి అధిక నికరాదాయం :**

తండ్రి 11 ఏళ్లనాడు మూడెకరాల్లో నాటిన చీనీ తోటను 2013 నవంబర్ నుంచి సూర్యప్రకాశ్ ప్రకృతి సేద్యంలోకి మార్చారు. బత్తాయిలో కాకర, అలసంద పంటలను అంతర పంటలుగా వేశారు. 3,500 లీటర్ల ట్యాంకులో జీవామృతాన్ని తయారు చేసి, డ్రిప్ ద్వారా పంటలకు సరఫరా చేస్తున్నారు. 2014లో 18 టన్నుల బత్తాయి పండ్ల దిగుబడి ద్వారా రూ.2.25 లక్షల ఆదాయం వచ్చింది. జీవామృతం తదితరాల తయారీ, కూలీలు, రవాణా చార్జీలు, పిచికారీలకు కలిపి రూ.25 వేల ఖర్చు పోగా రూ.2 లక్షల నికరాదాయం వచ్చిందని సూర్యప్రకాశ్‌రెడ్డి ఆనందంగా చెప్పారు. గతంలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడినప్పుడూ రూ. 90 వేలు ఖర్చయినా దిగుబడి 15 టన్నులకు మించలేదు. తొలి పంటలోనే సత్ఫలితాలు కనిపించడంతో సూర్యప్రకాశ్‌ను ప్రకృతి సేద్యం దిగుబడి, ఆదాయాల పరంగా అనుసరణీయమేనన్న భరోసా కలిగింది. ప్రస్తుతం బత్తాయిలో అంతరపంటగా కాకర, అలసంద వేశారు. వేసవిల మునగ, బొప్పాయి అంతరపంటలుగా వేయాలనుకుంటున్నారు.

**అరటిలో అంతర పంటగా వేరుశెనగ :**

గత జూన్‌లో మూడెకరాల్లో అరటి నాటారు. అంతరపంటగా వేరుశెనగ ప్రకృతి సేద్య పద్ధతిలో సాగు చేసి 24 క్వింటాళ్ల దిగుబడి సాధించారు. వేరుశనగ పప్పు క్వింటా రూ.5,350ల ధర పలికింది. ఆ తర్వాత రెండో అంతర పంటగా పప్పు దోసను కేవలం రూ. వెయ్యి ఖర్చుతో సాగుచేసి రూ.18 వేల ఆదాయం పొందారు. అరటి మరో 3 నెలల్లో గెలలు వేయనుంది. ముప్పావు ఎకరంలో పత్తిని పూర్తిగా ప్రకృతి సేద్య పద్ధతిలో సాగు చేసి 5 క్వింటాళ్ల దిగుబడి పొందారు. తమ ప్రాంతంలో తేలికపాటి నేలలో కరువు పరిస్థితుల్లో ఈ దిగుబడి తక్కువేమీ కాదని ఆయన అన్నారు. ఇంటి అవసరాల కోసం కొద్ది విస్తీర్ణంలో గోధుమ సాగు చేస్తున్నారు.

రసాయన ఎరువులు పూర్తిగా మానేసి క్రమం తప్పకుండా డ్రిప్ ద్వారా జీవామృతం ఇస్తున్నందు వలన భూమిలో వానపాములు, మేలు చేసే సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది పంటలకు సహజ పోషకాలను అందిస్తున్నాయని సూర్యప్రకాశ్ తెలిపాడు. వ్యవసాయంపైనే ఆధారపడి జీవించే రైతు తనకు ఎన్నో ఏళ్లుగా అలవాటైన సాగు పద్ధతి నుంచి, అది ఎంత నష్టదాయకంగా ఉన్నా, కొత్త పద్ధతిలోకి మారటం అంత తేలిక కాదు. కానీ, సాగు పద్ధతిని ప్రకృతికి అనుగుణంగా మార్చుకోవడం తప్ప సంక్షోభం నుంచి బయటపడే మరో మార్గం లేదని ప్రపంచ వ్యవసాయ, ఆహార సంస్థ (ఎఫ్ఏఓ) మొత్తుకుంటున్నది. ఉన్నత విద్యావంతుడైన సూర్యప్రకాశ్ వంటి యువ రైతుల చొరవ వల్ల ఈ మార్పు దిశగా వడివడిగా అడుగులు పడే అవకాశం ఉంది.

– **గవిని శ్రీనివాసులు,** కర్నూలు వ్యవసాయం

సాక్షి సౌజన్యంతో..........

## నెక్కలంలో ఏప్రిల్ 18న జరిగిన 2వ ఉచిత రైతు శిక్షణా శిబిరం ఫొటోలు

## ఉద్యాన రైతులకు ఉచిత సహాయవాణి

ఉద్యానరైతులు తమ సమస్యలు, సూక్ష్మనీటి సేద్యానికి సంబంధించిన ఫిర్యాదులను తెలియజేయడానికి ఉద్యానశాఖ ఉచిత సహాయ వాణి (టోల్‌ఫ్రీ నెంబర్) ఏర్పాటు చేసింది. ఆ నెంబర్ 1800 4252 960. సూక్ష్మ సేద్య పరికరాలు అమర్చడంలో ఆలస్యం, అందులోని లోపాలను సరిదిద్దడం తదితర అన్ని అంశాలపైనా రైతులు ఈ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదులు తెలుపవచ్చు. ఎరువులు, క్రిమిసంహారక మందులు అందకపోవడం, కూరగాయల విత్తనాలు అందకపోవడం తదితర విషయాలనూ ఇక్కడ వెల్లడించవచ్చు. సబ్సిడీ మంజూరులో ఆలస్యంపైనా నివేదించవచ్చు. వ్యవసాయశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఇటీవల ఈ ఉచిత సహాయ వాణిని ప్రారంభించారు.

## జూన్ 1-3 తేదీల్లో కరీంనగర్‌లో ప్రకృతి వ్యవసాయంపై పాలేకర్ శిక్షణ

కరీంనగర్ పట్టణం (ముకరంపూర)లోని పద్మనాయక కల్యాణ మండపంలో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంపై రైతులకు జూన్ 1,2,3 తేదీల్లో ప్రకృతి వ్యవసాయోద్యమ పితామహుడు శ్రీ సుభాష్ పాలేకర్ శిక్షణ ఇస్తారు. ఆసక్తి కలిగిన రైతులెవరైనా శిక్షణ పొందవచ్చని గ్రామభారతి ప్రధాన కార్యదర్శి శ్రీ పలుస కరుణాకర్ గౌడ్ తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
శ్రీ మధుసూదన్‌రెడ్డి – 90003 19345,
శ్రీ నాగేందర్‌రెడ్డి – 94402 13236.

## రైతుల మైండ్‌సెట్ మారాలి:

1వ పేజీ తరువాయి.....

రైతాంగ ప్రముఖులు డాక్టర్ యం.సత్యనారాయణ, ఘంటశాల కె.వి.కె సెంటర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్, డాక్టర్ యం.వి.రమణ,కె.వి.కె. ప్రిన్సిపల్ సైంటిస్ట్,బ్రీడింగ్ అగ్రికల్చర్ రీసెర్చి, డాక్టర్ వై.రాధాకృష్ణ,కె.వి.కె.ఘంటశాల రీసెర్చి సెంటర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఆగ్రోనమి అగ్రికల్చరల్, ప్రిన్సిపల్ సైంటిస్ట్,బ్రీడింగ్ అగ్రికల్చర్ రీసెర్చి,డాక్టర్ వై. వరప్రసాద్, గరికపాడు కె.వి.కె. సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, వ్యవసాయశాఖ సేంద్రియ విభాగ జిల్లా కోఆరినేటర్ శ్రీ సాంబశివరాశీవు తదితరులు పాల్గొన్నారు.

**లాండ్ లెవలర్ అద్దెకు లభించును**

వ్యవసాయ రైతు సోదరులు తమ పొలాల్లో నేల చదునుకు వినియోగించే లేండ్ లెవిలర్ ట్రాక్టర్ అద్దెకు కావలసిన వారు ఈ నెంబరుకు ఫోన్ నెం.కు సంప్రదించగలరు.

**జె.బసవరాజు - నోఫా**
ఫోన్: 9949228799

**స్నేహ బయోటెక్**
డోర్ నెం. 40-2-16,చుక్కపల్లి వారి వీధి,లబ్బీపేట, విజయవాడ – 520 010,

అన్ని వ్యవసాయ పంటలకు
చేపల,రొయ్యల చెరువులకు
ఉపయోగ పడే జీవన ఎరువులు
మా స్నేహ బయోటెక్ ద్వారా
సరసమైన ధరకు అందించబడును.
కావలసినవారు సంప్రదించగలరు.

టి.రవీంద్రకుమార్
9912764199

**నోఫా లో సభ్యత్వం కొరకు సంప్రదించండి!**

జె.బసవరాజు - 9949228799

**నోఫా చిరునామా**
నేచురల్ ఆర్గానిక్ ఫార్మర్స్ అసోసియేషన్ (నోఫా)
డోర్ నెం. 40-2-16, చుక్కపల్లి వారి వీధి,
లబ్బీపేట, విజయవాడ – 520 010,
ఫోన్: 9949228799

'నోఫా' పత్రికచందాకు, సభ్యత్వ చందాకు నేరుగా బ్యాంకులో నగదు బదిలీకు
Bank Name: State Bank Of India
A/C No: 33973069915
IFSC Code: SBIN0016576
MICR Code: 520002044
Mail-Id: nofa.vja@gmail.com
Web Site: www.kusalava.com/nofa/